నిర్వహణ లేక శిథిలావస్థకు..

- పిచ్చిమొక్కలు, కంకర తేలిన రోడ్లతో ఏఎమ్మార్పీ కాలనీ క్యాంపు ఆవరణ
- కూలిపోతున్న క్వార్టర్లు
- వేధిస్తున్న నిధుల కొరత

గుర్రంపోడు: అందమైన పార్క్, పలు కార్యాలయాలు, అధికారులకు గెస్ట్‌హౌజ్, గుర్రంపోడు మండల కేంద్రంలో 18 ఎకరాల స్థలంలో 105 నివాస క్వార్టర్లు, విశాలమైన రోడ్లతో ఏఎమ్మార్పీ కాలనీ ఆకట్టుకునేది. దశల వారీగా ఉద్యోగుల సంఖ్య తగ్గింపుతో క్వార్టర్లు చాలా వరకు ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం నిధులు లేక నిర్వహణ లోపాలతో క్వార్టర్లు సగానికిపైగా కూలిపోయి, మిగిలినవి శిథిలావస్థలో ఉన్నాయి. కిరాయి తక్కువగా ఉండటంతో గతేడాది వరకు 30కుపైగా ప్రైవేట్ వ్యక్తులు క్వార్టర్లలో ఉండేవారు. తరుచూ మంచినీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో పది మంది వరకు మిగిలారు. వీరితోపాటు కార్యాలయ ఉద్యోగులు ఉంటున్న మూడు క్వార్టర్లను ఖాళీ చేయాలని ఏఎమ్మార్పీ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేశారు. డివిజన్ కార్యాలయ పరిధిలో 25 మంది ఉద్యోగులు పనిచేస్తున్నా చాలా వరకు శిథిల క్వార్టర్లలో నుంచి క్రమంగా ఖాళీ చేశారు.

శిథిలావస్థలో డివిజన్ కార్యాలయం

ఏఎమ్మార్పీ ఆయకట్టుతోపాటు, కుంటలు, చెరువుల ఆయకట్టులను పర్యవేక్షించే ఏఎమ్మార్పీ డివిజన్–5 కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరుకుంది. రేకుల షెడ్‌తో నిర్మించిన ఈ కార్యాలయంలో కిటికీలు, తలుపులు ధ్వంసమై పాములు, తేళ్లు చేరుతుండడంతో ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. పక్కనే ఉన్న పార్కు ఆనవాళ్లు లేకుండా ఉండగా మరో గెస్ట్‌హౌజ్ భవనం శిథిలమైంది. సబ్ డివిజన్ కార్యాలయం కాలం చెల్లిన క్వార్టర్లలోనే ఉంది.


గుర్రంపోడులో శిథిలమైన ఏఎమ్మార్పీ కాలనీ క్యాంపు క్వార్టర్లు

ప్రతిపాదన దశలోనే నూతన నివాస భవనాలు

నీటిపారుదల శాఖ గుర్రంపోడు డివిజన్ పరిధిలో యాభై మంది వరకు ఉద్యోగులు, అధికారులు పనిచేస్తున్నారు. క్యాంపు క్వార్టర్లు శిథిలం కావడంతో వీరంతా నల్లగొండ, హైదరాబాద్ నుంచి రోజూ వచ్చిపోతున్నారు. ఇటీవల లష్కర్ పోస్టులు 57 మంజూరు కావడంతో వీరి సంఖ్య మరింతగా పెరగనుంది. గతంలో ఇక్కడ ఈఈగా పనిచేసిన శ్యామ్ ప్రసాద్‌రెడ్డి క్వార్టర్లను తొలగించి ఉద్యోగుల నివాసాలకు అపార్ట్‌మెంట్లు కట్టాలని ప్రతిపాదించినా అమలుకు నోచుకోలేదు.

ప్రతిపాదనలు పంపించాం



ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీలో నూతన క్వార్టర్ల నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు పంపించాం. క్యాంపు కాలనీ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. స్థలం ఆక్రమణకు గురికాకుండా నిఘా ఉంచాం.

– ఆనందరావు, గుర్రంపోడు డివిజన్ ఈఈ

ఏఎమ్మార్పీ ఖాళీ స్థలంపై కన్ను

ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీ చుట్టూ ప్రహరీ గాని, కంచెగాని లేకపోవడంతో ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. మండల కేంద్రం నడిబొడ్డున ఉన్న ఈ క్యాంపు కాలనీ స్థలాలను ఆక్రమణకు గురికాకుండా కాపాడుకోవడం అధికారులకు సమస్యగా మారింది. ఇప్పటికే ప్రభుత్వ శాఖల భవన నిర్మాణాలకు స్థలాల కేటాయింపు జరుగుతున్నా ప్రైవేట్ అవసరాలకు ఖాళీ స్థలం కేటాయింపు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో జిల్లా అధికార యంత్రాంగం పునరావాసం కింద ఒకరికి గృహనిర్మాణ అవసరాలకు జరిగిన ఖాళీ స్థలం కేటాయింపును రాష్ట్ర స్థాయిలో నీటిపారుదల ఉన్నతాధికారులు అనుమతించకపోవడంతో నిలిచిపోయింది.

క్లుప్తంగా

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

దేవరకొండ: మండలంలోని పాత్లావత్‌తండా (టి)లో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ, పల్లా ప్రవీణ్‌రెడ్డి, పద్మ, ఇద్దయ్య, రాజ్‌కుమార్, సరియా, పార్వతయ్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


కేంద్రాల వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి, కొత్తనందికొండ, బాల్నేపల్లి, చిట్యాల, మొల్కచర్లలో గల పోలింగ్ కేంద్రాలను గురువారం మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి పరిశీలించారు. అనంతరం పాఠశాలలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అడవిదేవులపల్లి ఎస్‌ఐ హరిబాబు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, వెంకట్రాంనాయక్, నాగునాయక్ తదితరులు ఉన్నారు.

బ్యాగులు, నోట్‌పుస్తకాలు అందజేత

చందంపేట: మండలంలోని ముర్పునూతల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం లోకసాని కృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు బ్యాగులు, షూ, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ లోకసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లోకసాని నవీన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, ఎంఈఓ సామ్యనాయక్, సర్పంచ్ రామకృష్ణ, హెచ్‌ఎం హర్యానాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ


టై, బెల్టులు పంపిణీ చేస్తున్న గోపాల్‌రెడ్డి

గుర్రంపోడు: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి గురువారం టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, హెచ్‌ఎం రాములు, సర్పంచ్ మన్రత్ సయ్యద్‌మియా, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, ఉట్లపల్లి సర్పంచ్ షాహిన్‌మదార్‌షా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టా అందుకున్న దేవరకొండ వాసి



మల్లిఖార్జున్

దేవరకొండ: దేవరకొండ పట్టణానికి చెందిన మల్లి ఖార్జున్ ఇటీవల పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మోనాడ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ అజిత్‌కుమార్ పర్యవేక్షణలో 'అన్ ఎనలిటికల్ స్టడీ ఆన్ ఎక్స్‌ప్లోరింగ్ ఫెమినైన్ సప్రెషన్ అండ్ ప్యాట్రియార్కి ఇన్ ద ఇండియన్ సొసైటీ విత్ ద హెల్ప్‌ఆఫ్ సెలెక్టెడ్ ఫిమేల్ అదర్స్' అనే అంశం చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టా అందుకున్నట్లు గురువారం ఆయన తెలిపారు.

ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా కుమార్‌నాయక్

దేవరకొండ: ఎన్ఎస్‌యూఐ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా నేనావత్ కుమార్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియామకపత్రం అందించినట్లు కుమార్ నాయక్ గురువారం తెలిపారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

దేవరకొండ: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులపై పోలీసుల దాడిని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం దేవరకొండలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, వలమల ఆంజనేయులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులపై దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, సహాని, బొడ్డుపల్లి అర్జున్, సిద్ధార్థ, సొబాన్, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్


ఆర్థికసాయం అందజేస్తున్న పాండు రంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు అండగా ఉండి, వారి జీవితాల్లో వెలుగు నింపడమే బుసిరెడ్డి ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని మేగ్యతండా, ధన్‌సింగ్‌తండా, భోజ్యతండా, శీతల్‌తండా, నేతాపురం గ్రామాల్లోని 17 మంది నిరుపేద కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు బిక్షా నాయక్, దూప్‌సింగ్, బాసిరెడ్డి కుమారి వెంకట్‌రెడ్డి, పమ్మి జనార్దన్ రెడ్డి, నాగేష్, ప్రభావతి సంజీవరెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, నాయకులు బుర్రి రాంరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివానందరెడ్డి, వెంకట్రాం రెడ్డి, వెంకటేశ్వరుల శ్రీను, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

పాల్వాయిని మండలంగా ప్రకటించాలి

గుర్రంపోడు: మండలంలోని పాల్వాయి గ్రామంలో పరిసర 14 గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గురువారం స్థానికంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువనాయకుడు మంచికంటి ప్రసాద్ మాట్లాడుతూ కొంతమంది అవగాహన లేక పాల్వాయిని గుడిపల్లిలో కలపాలని కోరుతున్నారని, భవిష్యత్తులోనైనా పాల్వాయి మండల కేంద్రమయ్యే అవకాశముందన్నారు. పాల్వాయిని గుడిపల్లిలో కలిపితే నష్టం జరుగుతుందని, ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి తీసుకెళ్లి మండలంగా ఏర్పాటు చేసుకునేందుకు కలిసికట్టుగా పోరాడుదామని కోరారు.


పాల్వాయిలో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

విద్యార్థుల సమస్యలు పట్టించుకోని వార్డెన్లు


హాలియాలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న శ్రీను

హాలియా: పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళ్ల కలకతో బాధపడుతున్నా వార్డెన్లు పట్టించుకోవడం లేదని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఆరోపించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురువారం అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో మౌలిక వసతులు సరిగ్గా లేవని, బాత్‌రూమ్‌లు, ఫ్యాన్లు కూడా లేవని అన్నారు. ఆయన వెంట కేవీపీఎస్ మండల అధ్యక్షుడు జీవన్ ఉన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో సర్వే

పెద్దవూర: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలపై గురువారం కేవీపీఎస్ నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు దొంతల నాగార్జున మాట్లాడుతూ ఒక్కో వార్డెన్‌కు మూడు, నాలుగు హాస్టళ్లకు ఇన్‌చార్జ్ ఇవ్వడంతో వారానికి ఒకసారి వచ్చిపోతున్నారని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలో వార్డెన్లు పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపించారు.

సంక్షిప్త సమాచారం

→ బాధిత కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని ధన్‌సింగ్ తండాకు చెందిన మేరావత్ మంగ్లా నాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మంగ్లా నాయక్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

→ పంచాయతీ కార్మికుల సమ్మె వాయిదా

త్రిపురారం: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య తెలిపారు. గురువారం ఆయన త్రిపురారంలో విలేకరులతో మాట్లాడారు. డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవోజు సురేష్ పాల్గొన్నారు.

→ కేసీఆర్ మాయమాటలకు మోసపోవద్దు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎన్నికలు దగ్గరపడుతుండటంతో సీఎం కేసీఆర్ మరోసారి మాయ మాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి మండలంలోని ఎర్రచెరువుతండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు రమావత్ రామరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జైవీర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్, లాలు నాయక్, ముని నాయక్, శ్రీరాములు, రాజు, తారాసింగ్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

→ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

హాలియా: ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ సాధనకు ఈనెల 17న నల్లగొండలో జరిగే విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ కోరారు. గురువారం హాలియా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన కరపత్రాలు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ అనుముల మండల ఇన్‌చార్జ్ గార్లపాటి ప్రసాద్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి కరుణాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ నూకపంగ మోహన్ మాదిగ, నాయకులు వినోద్, చింటు, కావేరి, పూజ, హేమంత తదితరులు పాల్గొన్నారు.

→ దాడులను అరికట్టాలి

చింతపల్లి: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట క్రైస్తవులు నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో ఎర్ర జగన్, రవికుమార్, యాదయ్య, ఆనందం, వంశీ, స్టెఫి, అమృత, ప్రసాద్ తదితరులున్నారు.

→ రాజకీయంగా ఎదగాలి

కొండమల్లేపల్లి: మున్నూరు కాపు మహిళలు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార పొదుపు, పరపతి సంఘం లిమిటెడ్ సొసైటీ ఉన్నత కార్యనిర్వహణ అధికారి సర్దార్ పుట్టం పురుషోత్తమరావు కోరారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరిగిన మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు వాసుదేవుల వెంకటేశ్వర్లు, కాశెట్టి కుమార్‌పటేల్, కోట్ల జగదీశ్, పాల్వాయి నిరంజన్, పన్నాల శ్రీనివాస్, మహేందర్, లోకసాని నరేందర్, గోపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

→ రెండో ఏఎన్ఎంల నిరసన

కొండమల్లేపల్లి: రెండో ఏఎన్ఎంలు గురువారం కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. 16 సంవత్సరాలుగా ఏఎన్ఎంలుగా పని చేస్తున్నామని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, తిరుపతమ్మ, జ్యోతి, శ్రీదేవి, ఇఫ్రాత్, బ్లెస్సి, రవి పాల్గొన్నారు.

→ రెగ్యులరైజ్ చేయాలి

డిండి: పీహెచ్‌సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డిండి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో వారు నిరసన తెలిపారు. కార్యక్రమంలో చంద్రకళ, పద్మ, సౌజన్య, సలోమి, రాణి, ప్రేమలత, రుక్సానా తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా: గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని వీర్లగడ్డతండా, పుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, పంగవానికుంటతండాలో సీసీ, డ్రైనేజీ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 108, 102 నాలుగు వాహనాలను ప్రారంభించారు. అదేవిధంగా పట్టణంలోని 3వ వార్డుకు చెందిన ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య అమ్మమ్మ గోనె ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని, అదే వార్డుకు చెందిన చాగంటి బాల యేసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.


హాలియాలో 108, 102 వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

గృహలక్ష్మి పథకానికి భారీగా దరఖాస్తులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకానికి బుధవారం, గురువారం రెండు రోజుల్లో కలిపి భారీగా దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని 46 గ్రామ పంచాయతీల కోసం తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయగా 1,658 దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులుండగా.. మున్సిపల్ కార్యాలయంలో 6 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 1,370 దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కౌంటర్ల ద్వారా మొత్తం 3,028 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన


మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరణ గడువును మరో 20 రోజుల పాటు పెంచాలని గురువారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శులు మల్లు గౌతమ్‌రెడ్డి, బావండ్ల పాండు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరశురాములు, జిల్లా నాయకులు పాపారావు, బాషా పాల్గొన్నారు.

గడువు పెంచాలి


కూలీలతో మాట్లాడుతున్న నివేదితారెడ్డి

నిడమనూరు: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువును పొడిగించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిడమనూరు మండల కేంద్రంలో ఆమె గురువారం వ్యవసాయ కూలీలతో మాటామంతి నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి రామలింగం, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

కొండమల్లేపల్లి: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వివిధ కళాశాలల్లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బి.వెంకటేశ్, హతిరాం, సాయి, నవీన్, లక్ష్మణ్, శివ, అంజి, అనిల్, రాజు, శివప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

భగీరథ కార్మికులకు రూ.26వేల వేతనమివ్వాలి

హాలియా: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హాలియా పట్టణంలో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 రోజులుగా తమ డిమాండ్ల సాధనకు కార్మికులు సమ్మె చేస్తున్నారని, మణికంఠ, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ యజమాన్యాలు చర్చలకు ముందుకు రావాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నాగార్జున సాగర్ నియోజకవర్గ మిషన్ భగీరథ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, గుర్రం వెంకటేశ్వర్లు, శ్రావణ్, యాదగిరి, జానీ, పరమేష్, రాజేందర్, దుర్గయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కార్మికుల పొట్ట కొడుతున్న మోదీ సర్కార్


ధర్నాలో మాట్లాడుతున్న రామస్వామి

దేవరకొండ: కేంద్రంలోని మోదీ సర్కార్ కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేటర్లకు దోచిపెడుతోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ఆరోపించారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నూనె వెంకటేశ్వర్లు, జూలూరి వెంకట్రాములు, వెంకటయ్య, మైనోద్దీన్, మల్లయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఎస్‌పీఎల్ ఎన్నిక

గుర్రంపోడు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం స్కూల్ ప్యూపుల్ లీడర్ ఎన్నిక నిర్వహించారు. బ్యాలెట్ ద్వారా 500 మంది విద్యార్థులు ఓటు వేసి లీడర్‌ను ఎన్నుకున్నారు. బాలుర విభాగంలో ఎస్‌పీఎల్‌గా లాల్‌కుమార్, బాలికల విభాగంలో ఎస్‌పీఎల్‌గా సమిత, ఏఎస్‌పీఎల్‌గా దేవేందర్, సారికలను ఎన్నుకున్నారు. ప్రిన్సిపాల్ అపర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఓటు వేస్తున్న ప్రిన్సిపాల్ అపర్ణ

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..

తిరుమలగిరి(సాగర్): మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుముల, తిరుమలగిరి మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు యనమల సత్యం, పోతుగంగి తిరుమల్, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మహిళ అధ్యక్షురాలు జంగాల లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం

మిర్యాలగూడ టౌన్: తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసా రవి, డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న గర్భిణులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్యలక్ష్మి పథకం కింద గర్భిణులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లీలాకుమార్, మాధవి, పీహెచ్ఎస్ పూలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు శారద, గుత్తా రాణి, పార్వతి, రాధ, లక్ష్మి, కోమల, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

బంగారుగడ్డ పీహెచ్‌సీలో..

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని బంగారుగడ్డ పీహెచ్‌సీలో గురువారం సీడీపీఓ మమత ఆధ్వర్యంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసా రవి, డాక్టర్ సంజయ్, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, ఫర్జాన, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


భోజనాలు చేస్తున్న గర్భిణులు

పౌష్టికాహారం అందజేత

వేములపల్లి: ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా వేములపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు గురువారం పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుచరిత, సీహెచ్‌ఓ శ్రీనివాస్‌స్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, రజిని, హెల్త్ సూపర్‌వైజర్ శాంతమ్మ, అబ్దుల్లా, స్టాఫ్ నర్స్ శౌరీ, అంగన్‌వాడీ టీచర్లు రుద్రమదేవి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్: సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర అధికార కోశాధికారి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి కోరారు. ఈమేరకు గురువారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పీ ఈఈ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు సాగు నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సాగు నీరు విడుదల చేయకుంటే బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, దామరచర్ల మండల అధ్యక్షుడు జానకిరామ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు శేఖర్ తదితరులున్నారు.


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

రైతు బాంధవుడు ప్రధాని మోదీ

చింతపల్లి: ప్రధాని మోదీ రైతు బాంధవుడని కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో రైతులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్, గొడుగు శ్రీనివాస్, మంగులాల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి కోరారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పేర్ల జితేందర్, పాక నగేశ్, బాబులాల్, భరత్, ఎండీ జహీర్ పాల్గొన్నారు.

తండాల్లో తీజ్ వేడుకలు

పెద్దఅడిశర్లపల్లి: పెద్దఅడిశర్లపల్లి మండలం చింతల్ తండా, పుట్టంగండి తండాల్లో గురువారం తీజ్ వేడుకలు నిర్వహించారు. తండాలోని యువతులు, మహిళలు మొలకెత్తిన విత్తనాల బుట్టలతో ఊరేగింపుగా వెళ్లి సీత్లా భవాని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఎస్ఈ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

జానిగానితండాలో..

కొండమల్లేపల్లి: మండల పరిధిలోని జానిగానితండాలో గురువారం తీజ్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ రమేశ్, నాయకులు రమావత్ దస్రూనాయక్, పస్నూరి యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జానిగానితండాలో తీజ్ వేడుకలు

బస్‌పాస్‌ల పంపిణీ

మిర్యాలగూడ: ఆయా గ్రామాల నుంచి దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు వస్తున్న విద్యార్థినులకు గురువారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సహకారంతో బస్‌పాస్‌లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గోపి, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు రూపదత్తునాయక్, ప్రిన్సిపాల్ హజారయ్య, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

నియామక పత్రాలు అందజేత



నియామక పత్రాలు అందజేస్తున్న జానారెడ్డి, జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు నాగార్జునసాగర్‌లోని తమ నివాసంలో మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి , జైవీర్‌రెడ్డిలు శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. అనుముల మండల అధ్యక్షులుగా తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కోట నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, కోశాధికారి కుందూరు రాజేందర్‌రెడ్డి ,గుర్రంపోడు మండల ప్రధాన కార్యదర్శిగా వడ్డెగోని యాదగిరిగౌడ్, కార్యదర్శిగా మామిడి పెద్దులు, కార్యవర్గ సభ్యులుగా గంగారి కృష్ణ, ఏడుకొండలు, తిరుమలగిరి(సాగర్) మండల కార్యదర్శిగా ఆంగోతు సరిరామ్ నాయక్, సహాయ కార్యదర్శిగా సపావత్ బద్రినాయక్ సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌గా షేక్ ఖాసీంలు ఎంపికయ్యారు.

ఆచారి మృతి బాధాకరం

చింతపల్లి : సీపీఐ సీనియర్ నాయకులు సుంకోజు ఆచారి మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. నసర్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఆచారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి ఎర్ర జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆచారి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పోలె వెంకటయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, నర్సింహ, వెంకటయ్య, వెంకటాచారి, లక్ష్మాచారి, సాయికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

చింతపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్ యాదవ్ కోరారు. శుక్రవారం బీజేపీ నాయకులు పాఠశాలను సందర్శించి మాట్లాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెన్నం శేఖర్, బొడ్డు మహేశ్, సతీష్, అభినవ్, శ్రీశైలం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుకుటుంబాల సంక్షేమానికి కృషి

చందంపేట : చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య అన్నారు. కంబాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 16 చెంచు కుటుంబాలకు ఐటీడీఏ నుంచి రూ.35లక్షలు మంజూరవ్వగా ఇందుకు గాను ముందస్తుగా రూ.3.57లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సర్వయ్య కుమారుడు రవికుమార్ రూ.3.57లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో జాతీయ జెండాల విక్రయం

అడవిదేవులపల్లి : 'హర్ ఘర్ తిరంగ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోస్టాఫీసు వద్ద జాతీయ జెండాల విక్రయాలపై ఎంఓ నర్సింహారెడ్డి అవగాహన కల్పించారు. ఈనెల 12నుంచి ప్రతి పోస్టాఫీసుల్లో జాతీయ జెండాను రూ.25లకు మాత్రమే విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను కొనుగోలు చేసి ఇళ్లపై ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టు మాస్టర్ నర్సింహాచారి, గ్రామ కార్యదర్శి వాసుదేవారెడ్డి, ఏబీపీఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతల నుంచి ప్రజలను రక్షించాలి

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గంలో మూడు రోజుల నుంచి త్రీ ఫేజ్, సింగిల్ ఫేజ్ కరెంట్ లేక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాత్రి సమయంలో కరెంట్ తీసేస్తుండడంతో వ్యవసాయానికి కరెంట్ రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

విధుల్లోకి పంచాయతీ కార్మికులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా విరమించుకొని శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధానమైన డిమాండ్లను పదిహేను రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి జేఏసీ నాయకులకు తెలపడంతో సమ్మె విరమించి విధుల్లోకి చేరారు. నాలుగు రోడ్ల కూడలి అయిన కొండమల్లేపల్లి కొంతమేరకు మళ్లీ శుభ్రతను సంతరించుకోవడం జరిగింది.

పల్లెల్లో 'సంపద వనాలు'

- తిరుమలగిరి మండలంలో అల్వాలలో ఏర్పాటు
- ఎకరా స్థలంలో ఆదాయం వచ్చే మొక్కల పెంపకం
- సంరక్షణ బాధ్యత ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లదే



అల్వాలలో నాటుతున్న సంపద వనాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వేయిల సంఖ్యలో మొక్కలను పెంచుతోంది. దీనికి కొనసాగింపుగా ప్రతి గ్రామంలో పల్లెప్రకృతి వనాలు, మండలంలో ఒకటి, రెండు గ్రామాల్లో బృహత్ పల్లెప్రకతి వనాల పేరుతో చిట్టడవులను పెంచుతున్నారు. ఇప్పుడు సరికొత్తగా మరో విధానంతో గ్రామంలో మొక్కలను పెంచే విధానానికి ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంపద వనాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలాల్లో అనువైన ప్రభుత్వ భూములు ఉన్న గ్రామాల్లో ఈ సంపద వనాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుమలగిరి(సాగర్) మండలంలోని అల్వాల గ్రామపంచాయతీలో ఎకరం ఎస్‌ఎస్పీ భూమిలో సంపద వనాలను ఏర్పాటు చేస్తునానరు. దీని ప్రధాన ఉద్దేశం వీటి ద్వారా గ్రామాలకు కొంత ఆదాయం రావాలనేది. వెదురుతో పాటు వేప, నారింజ, చింత రకరాల మొక్కలను నాటుతున్నారు. సంపద వనాల్లో ఎకరానికి 800 వరకు మొక్కలను నాటనున్నారు.

ఆదాయం ఇలా...

పండ్లు లేదా ఎదురు వంటి పంట ఉత్పత్తులను విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. సంపద వనాలను సంరక్షించు బాధ్యతను ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు అప్పగిస్తారు. మొక్కలకు నీరు పట్టడం, కంచె ఏర్పాటు చేయడం వంటి తదితర పనులు చేస్తారు. దీంతో పంచాయతీలపై భారం కూడా పడకుండా ఉంటుంది. ఫలసాయం మాత్రం పంచాయతీలకు అందుతోంది. దీంతో పంచాయతీలకు అదనపు ఆదాయం వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

పంచాయతీలకు అదనపు ఆదాయం



సంపద వనాలతో పల్లెలకు ఆదాయం సమకూరనుంది. ప్రస్తుతానికి ప్రభుత్వం మండలానికి ఒక గ్రామంలో మాత్రమే ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగానే అల్వాలలో ఎస్‌ఎస్పీ ల్యాండ్ సౌకర్యం ఉండటంతో ఆ గ్రామాన్ని ఎంపిక చేశాం. ప్రస్తుతానికి మొక్కలను నాటే కార్యక్రమం జరుగుతుంది. సంపద వచ్చే మొక్కలనే నాటుతున్నాం.

– ఖాజా అస్గర్‌అలీ, ఎంపీడీఓ, తిరుమలగిరి

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నోముల భగత్



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే భగత్, రేషన్ డీలర్లు

హాలియా : అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు 50శాతం కమిషన్ పెంచడంపై రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి మ్మెల్యేతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ స్వరాష్ట్ర పరిపాలనలో తెలంగాణ ప్రజల కళలను సహకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా రేషన్ డీర్లు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట



108 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : రాష్ట్రంలో వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 108వాహనాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం 108 వాహనాన్ని కేటాయించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 108, 102 వాహనాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారు 108 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటీవ్ ఫెడరేషన్ చైర్మన్ సోమభరత్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, ఎంపీపీ బాలునాయక్, జెడ్పీటీసీ సేవ్య నాయక్, సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, రవీందర్‌నాయక్, సైదా నాయక్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ కర్ణన్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

వేములపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ కర్ణన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఆరోగ్య మహిళా కేంద్రానికి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకునేలా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. పీహెచ్‌సీకి వచ్చే ప్రతి మహిళకు ఎనిమిది రకాల పరీక్షలు నిర్వహించి వారికి తగిన సలహాలు, సూచనలు అందించాలన్నారు. రోగుల పట్ల అశ్రద్ధ వహించవద్దని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, ఎంపీపీ పుట్టల సునీత, వైద్యాధికారి సుచరిత, ఎంపీఓ సంగీత, సీహెచ్‌ఓ స్వామి, ఎల్‌టీ శ్రీనివాస్, సూపర్‌వైజర్ అబ్దుల్లా, స్టాఫ్ నర్స్ శౌరీలు, ఫార్మాసిస్ట్ శోభ, నరేష్, నాగమణి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్

చింతపల్లి : తీజ్ పండుగ గిరిజన సంప్రదాయానికి ప్రతీక అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధైర్యపురితండాలో తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగ సంబరాలను రాష్ట్రంలోని అన్ని నగర, పట్టణాలు, గ్రామాలు, తండాల్లో గిరిజనులు అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. తొమ్మిది రోజుల పాటు నవధ్యానాలకు పూజలు చేయడం తీజ్ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు వాంకుడావత్ బాల్‌సింగ్, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, ఉజ్జిని నరేందర్‌రావు, వింజమూరి రవి, కుంభం శ్వేతా, చంద్రయ్య, బిచ్యా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వాయిని మండలంగా ప్రకటించాలి



ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

గుర్రంపోడు : పాల్వాయి గ్రామం కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే నోముల భగత్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండలకేంద్రమైన గుర్రంపోడు 15 కిలోమీటర్ల దూరం ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నల్లగొండ దేవరకొండ ప్రధాన రహదారిపై ఉండి ఎన్నో గ్రామాలకు కూడలిగా ఉన్న పాల్వాయిని మండలంగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్‌కు, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి మండలంగా ప్రకటించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు. ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, రామగిరి చంద్రశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చేయూత



గుర్రంపోడులో నిరుపేదలకు ఆర్థికసాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

గుర్రంపోడు : మండలంలోని గుర్రంపోడు, తేనపల్లి, ముల్కలపల్లి, పోచంపల్లి, ఉట్లపల్లి , వెంకటాపురం, సుల్తాన్‌పురం, మక్కపల్లి, తానేదార్‌పల్లి, పల్లిపాడు, బ్రహ్మణగూడెం గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆయా గ్రామాల్లో 45మంది నిరుపేదలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, గిరిజనులకు, వికలాంగులకు, అనాథలకు, వృద్ధులకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి రవికుమార్, తిరుమలగిరిసాగర్ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు మస్రత్ సయ్యద్‌మియా, ప్రతాప్‌రెడ్డి, షేక్ మదార్‌షా, వాడపల్లి రంగమ్మ, బాల్‌రెడ్డి. జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల అంజిరెడ్డి,జాల మల్లేషం, పూల సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రూప్–2 పరీక్షలు వాయిదా వేయాలని వినతి



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : గ్రూప్–2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ శుక్రవారం బీజేవైఎం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చిల్లచంర్ల అఖి, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పేదమాం భరత్ మాట్లాడారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది అభ్యర్థులకు ఒకే నెలలో జెఎల్‌తో పాటు గురుకుల తదితర పరీక్షలు ఉండటం వలన అన్ని పరీక్షలు నెలన్నర ఒకే సమయంలో పరీక్షలు ఉండటంతో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్ నాయక్, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాం, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు కొండేటి శేఖర్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి మేడి నవీన్, ఉపాధ్యక్షులు అశోక్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు జానకిరాంరెడ్డి, నాయకులు ఉన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నాలు, సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సంబంధించిన వాల్ పోస్టర్‌ను కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మంద సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు గనిమళ్ల శ్రీరాములు, చేపూరి సంజీవ్‌కుమార్, దేవకుమార్,నల్ల నరసింహ, పాక నాగేంద్రమ్మ, జనార్ధన్‌రెడ్డి, ఆనందరావు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఈ నెల 13న నిర్వహించే కరణం నియోగి బ్రాహ్మణ సంఘం ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్లు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, బోయినపల్లి వెంకట్‌రమణారావు, దూళిపాల రామకృష్ణప్రసాద్, తడకమళ్ల రాంరంగారావు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సభకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో పాటు బండారు రాంప్రసాద్‌రావు, వూరే సురేందర్‌రావు, శ్రీధర్‌రావు, శ్రీధర్‌బాబు, వేణుగోపాలచారి, రామచంద్రారావు, సతీష్, దేవిప్రసాద్, చకిలం అనిల్‌కుమార్‌లు కూడా హాజరవుతున్నారని తెలిపారు.

మండలం ఏర్పాటయ్యేంత వరకు సమ్మె



సమ్మెలో పాల్గొన్న నాయకులు

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేసేదాకా సమ్మెను కొనసాగిస్తామని పులిచర్ల మండల సాధన సమితి చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలతో పాటు పెద్దవూర, పీఏపల్లి మండలాలకు చెందిన 13 మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిరవదిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని 13 గ్రామ పంచాయతీలు తీర్మానం చేశాయని, 246రోజులుగా ఇదే విషయాన్ని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి విన్నవించామని పేర్కొన్నారు. మండలానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులు పులిచర్లలో ఉన్నాయని, నూతన మండలంగా ఏర్పాటు చేస్తే సుదూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నుంచి విముక్తి కలుగుతుందన్నారు. మండలం ఏర్పాటయ్యే దాకా ఎన్ని అవరోధాలు వచ్చినా, ఆటంకాలు ఏర్పడినా నిరవధిక సమ్మెను ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సర్పంచ్‌లు దండ మనోహర్ రెడ్డి, శంకర్‌నాయక్, అరుణ, సైదమ్మనాగయ్య, నరేష్, నరేందర్, సతీష్, ఎంపీటీసీలు దేవసాని లక్ష్మమ్మపుల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, రవినాయక్, బాలాజీ, వెంకటయ్య, సత్యనారాయణ, కృష్ణ, పాల్గొన్నారు.

కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి



మిర్యాలగూడ అర్బన్: మాట్లాడుతున్న శంకర్

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కళాశాలలో నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా వినయ్, సాయిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కొర్ర సైదానాయక్, వదూద్, జగన్, వీరన్న, తరుణ్, సమ్మద్, రవి, తదితరులు ఉన్నారు.

కేజీబీ వీభవనం..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలో అద్దెభవనంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మౌలిక వసతులు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నూతన భవనాన్ని పరిశీలించి, ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ బలోపేతం కోసం విద్యార్థులు సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలేటి చందు, సాయి, నవీన్ పాల్గొన్నారు.

సకాలంలో పౌష్టికాహారం తీసుకోవాలి




పీహెచ్‌సీలో భోజనాలు చేస్తున్న గర్భిణులు, బాలింతలు

త్రిపురారం : గర్భిణులు, బాలింతలు సకాలంలో పౌష్టికాహారం తీసుకోవాలని త్రిపురారం పాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ నాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దామరచర్ల పాజెక్ట్‌లో త్రిపురారం క్లస్టర్ అంగన్ వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు డాక్టర్ శంకర్ నాయక్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమపై మందులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఫరిధా బేగం, నాగమణి తపాల్గొన్నారు.

పెద్దవూర : శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని అవి అమృతంతో సమానమని ఏసీడీపీఓ సువర్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

డిండి : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఒక పూట సంపూర్ణ భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, మంగమ్మ, సత్యవాణి, పద్మ అంగన్‌వాగీ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం అందజేత



తిరుమలగిరి : విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న అంగన్‌వాడీ విద్యార్థులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కృష్ణపట్టి ప్రాంతంలోని 12 గ్రామాల్లోని 17 అంగన్‌వాడీ పాఠశాలలకు నాట్కోట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాట్కోట్రస్ట్ ప్రతినిధి జీఎల్ఎన్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని తంగెళ్లతండా, పర్వేదుల, పాల్తీతండా గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం శుక్రవారం నాట్కో ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాట్కో ట్రస్ట్ ఎగ్జిక్యూటీవ్ జీఎల్ఎస్ రావు మాట్లాడారు. మారుమూల గిరిజన తండాల్లో అంగన్‌వాడీలను బలోపేతం చేయడమే ధ్యేయంగా నాట్కో ఫార్మా చైర్మన్ నన్నపనేని వెకంయ్య చౌదని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విగ్రహావిష్కరణ

డిండి : మండల పరిధిలోని బొగ్గులదొన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తండు వెంకటయ్య కుమారుడైన రవితేజ గత సంవత్సర క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా రవితేజ జ్ఞాపకార్థం మండలంలో బాపన్‌కుంట సమీపంలోని పొలంలో ఏర్పాటు చేసిన రవితేజ విగ్రహాన్ని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శుక్రవారం ఆవిష్కరించారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

అడవిదేవులపల్లి : ఓ హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ ముత్తినేని సత్యనారాయణరెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లిలో ఈనెల 7న హత్యకు గురైన జడ కోటేశ్వర్‌రావు కేసులోని ప్రధాన నిందితులు కాశయ్య, జడ శ్రీను, జడ నర్సింహాలను మిర్యాలగూడ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

రాజు మృతి బాధాకరం

చందంపేట : చందంపేట మండలంలోని సీత్యతండాకు చెందిన పాత్లావత్‌రాజు మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఉన్నారు.

విధులు బహిష్కరించి నిరసన

గుర్రంపోడు : వైద్య ఆరోగ్యశాఖలో రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏఎన్ఎంలు శుక్రవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. పదేళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రత్నకుమారి, సాలమ్మ, హారతి, సుజాత, ఇందిరా, సునీత, వెంకటమ్మలు పాల్గొన్నారు.

పొగిళ్ల గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభం

చందంపేట : చందంపేట మండలంలోని పొగిళ్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభమైందని సర్పంచ్ రోజా రవినాయక్ పేర్కొన్నారు. ప్రారంభమైన బస్సు సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నిడమనూరు : మండలకేంద్రంతో పాటు మండలంలోని ముప్పారంలో శుక్రవారం వ్యవసాయ రైతు కూలీలతో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితరెడ్డి మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శిరీష, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఉన్నం ఉషాకిరణ్, రాములు వీరేశం పాల్గొన్నారు.

ఎంపీపీ ఆర్థిక సహకారంతో వైద్య పరీక్షలు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎంపీపీదూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో బుధవారం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్‌లో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అలాగే వివిధ రకాలైన ఆపరేషన్లు అవసరమైన 30మందిని శుక్రవారం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి పంపించి ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదిపాల శ్రీధర్ రెడ్డి, మిద్దె యాదయ్య, కందుల వెంకట్‌రెడ్డి, మంగ్యానాయక్, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : మండలంలోని వీర్లగడ్డ తండాకు చెందిన దేపావత్ లచ్చిరాం నాయక్ (తెలంగాణ స్టేట్ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ) అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పానుగోతు రవి నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రిక్కల ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి లచ్చిరాం నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళుర్పించారు.

13న విద్యార్థులకు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : 2023 ఇంటర్మీడియేట్ పరిక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈనెల 13న మాస్టర్ మైండ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల అడ్మిన్ అడ్వయిజర్ మట్టుపల్లి మోహన్ శుక్రవారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ సన్మానం కార్యక్రమం పట్టణంలోని సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం కోసం సెల్ నంబరు– 9248722218, 9949239704ను సంప్రదించాలని కోరారు.

దోమలను నివారించాలి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చి దోమలను నివారించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మల్లు గౌతం రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, బొంగరాల వెంకటయ్య, ఎండి.బాషా, జక్కుల నర్సయ్య తదితరులున్నారు.

పాఠశాలకు ఫర్నీచర్ బహూకరణ

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పోల్కంపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ బీసీసెల్ అధ్యక్షుడు బోదాసు రాజు పుట్టిన రోజు సందర్భంగా రూ. 50 వేలు విలువ చేసే ఫర్నీచర్, విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏకాంతం, కొండల్‌గౌడ్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.